# Press Release on the current situation in Afghanistan

August 17, 2021

# ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రస్తుత పరిస్థితులపై పత్రికా ప్రకటన

ఆగస్ట్ 17, 2021

కాబూల్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, మా దౌత్య సిబ్బందిని తక్షణం భారత్‌కు తరలించాలని నిర్ణయించాం. ఈ తరలింపు అనేది రెండు దశల్లో పూర్తయింది అలాగే రాయబారితో పాటు భారత్‌కు చెందిన సిబ్బంది మొత్తం ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకున్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న నేపథ్యంలో, అక్కడ ఉన్న భారతీయ పౌరులందరి కోసం ఎప్పటికప్పుడు ప్రయాణ సంబంధమైన అలాగే భద్రతాపరమైన సూచనలను జారీ చేస్తూ వస్తున్నాం. ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నవారిని వెంటనే తిరిగి రావాల్సిందిగా ఇప్పటికే కోరగా, ఇతరులెవరినీ కూడా అక్కడికి ప్రయాణించవద్దని సూచించాం. అయినప్పటికీ, చాలామంది భారతీయులు ఆ దేశంలో చిక్కుకుపోయారు, వీరిలో కొందరు ఇతర దేశాలకు చెందిన సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్న భారతీయ పౌరులందరి గురించి కచ్చితమైన సమాచారాన్ని పొందడం అనేది మా తక్షణ ప్రాధాన్యత. వాళ్లు మరియు / లేదా వారు పనిచేస్తున్న సంస్థలు వెంటనే కింద పేర్కొన్న విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)కు చెందిన ప్రత్యేక ఆఫ్ఘనిస్థాన్ సెల్‌ను సంప్రదించి తగిన వివరాలను అందజేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం:

**ఫోన్: +91-11-49016783, +91-11-49016784, +91-11-49016785**

**వాట్సాప్: +91 80106 11290**

**ఈమెయిల్: SituationRoom@mea.gov.in**

ఇక ఆఫ్ఘన్ పౌరుల విషయానికొస్తే, ఇ-ఎమర్జెన్సీ వీసా సదుపాయం ద్వారా మా వీసా సేవలు కొనసాగుతాయి, ఆఫ్ఘన్ పౌరులకు కూడా ఇది అందుబాటులో ఉంటుంది. https://indianvisaonline.gov.in/evisa/Registration అనే మా ఇ-వీసా పోర్టల్ ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఆఫ్ఘన్ సిక్కులు అలాగే హిందూ సమాజానికి చెందిన నాయకుల నుంచి మాకు ఇప్పటికే అభ్యర్థనలు వచ్చాయి, అలాగే వారితో మేము సంప్రదింపులు జరుపుతున్నాం.

కాబూల్ విమానాశ్రయం ప్రస్తుత నిర్వహణ స్థితి అనేది ఆఫ్ఘనిస్థాన్‌కు రాకపోకల విషయంలో ప్రధానమైన సవాలుగా నిలుస్తోంది. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) ద్వారా యునైటెడ్ స్టేట్స్ (యూఎస్) విదేశాంగ మంత్రితో సహా అత్యున్నత స్థాయిల్లోని మా భాగస్వాములతో చర్చిస్తున్నాం. భారతీయులందరినీ సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది అలాగే కాబూల్ విమానాశ్రయంలో వాణిజ్యపరమైన కార్యకలాపాలు తిరిగి ప్రారంభమైన వెంటనే విమాన సదుపాయాలను ఏర్పాటు చేస్తాం.

న్యూఢిల్లీ
ఆగస్ట్ 17, 2021

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.